www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 16 ఆగస్టు 2024 | 5 | ఏలూరు

ఉపాధి హామీ పనుల్లో అవకతవకలపై ఫిర్యాదులు

నూజివీడు టౌన్ :ఉపాధి హామీ పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్ల చేతివాటంపై ఫిర్యాదులు వస్తున్నాయి. మండలం వ్యాప్తంగా 29 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి ఉపాధి హామీ పనుల్లో అవకతవకలను సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. మీర్జాపురం, రామన్నగూడెం, పల్లెర్లమూడి, తుక్కులూరు, హనుమంతులగూడెం గ్రామాల్లో అధికార యంత్రాంగం పర్యటించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మీర్జాపురం గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో 395 మంది జాబ్ కార్డుదారులు చేసిన పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు అవకతవకలకు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. బినామీ మస్టర్లు వేశారని, జాబ్ కార్డు మంజూరుకు రూ.500 నుంచి రూ.వెయ్యి వరకు ఫీల్డ్ అసిస్టెంట్లు వసూలు చేశారని బృంద సభ్యులకు పలువురు ఫిర్యాదు చేశారు. పలుగ్రామాల్లో ఉపాధి హామీ పనుల అక్రమాలపై సామాజిక తనిఖీ సంస్థ సభ్యులకు రాత పూర్వక ఫిర్యాదులు చేస్తున్నట్లు ఎస్ఆర్‌పి సూర్యచక్ర, డిఆర్‌పి సాంబశివరావు తెలిపారు.

రైతు సంక్షేమానికే తొలి ప్రాధాన్యత

- పోలవరం, చింతలపూడి ప్రాజెక్టుల పూర్తిపై చిత్తశుద్ధితో ముందుకు
- ఇప్పటి వరకూ కౌలు రైతులకు రూ.82 కోట్ల రుణాలు మంజూరు
- 12,500 ఎకరాల్లో ఉద్యాన పంటల విస్తరణకు ప్రణాళిక
- 78వ స్వాతంత్ర దినోత్సవంలో మంత్రి కొలుసు పార్థసారధి
- ఆకట్టుకున్న శకటాలు, డాగ్ విన్యాసాలు
- మెరుగైన పనితీరు కనబర్చిన అధికారులకు ప్రశంసాపత్రాలు

జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న మంత్రి, కలెక్టర్, ఎస్‌పి, జెసి

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

సాగునీటిరంగం, రైతాంగ సంక్షేమమే తమ తొలి ప్రాధాన్యత అని, పోలవరం, చింతలపూడి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నామని, 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్‌పరేడ్ గ్రౌండ్స్‌లో ఇచ్చిన తన సందేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో గురువారం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ప్రజల రేపటి ఆకాంక్షలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. స్వాతంత్ర సముపార్జన కోసం సర్వస్వం త్యాగం చేసిన ఆనాటి అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో నేటి యువత దేశాభివృద్ధికి కషి చేయాలన్నారు. సంపద సృష్టితో సంక్షేమ పథకాల విస్తృత అమలును పటిష్టం చేయనున్నామని మంత్రి చెప్పారు. సూపర్ సిక్స్‌కు తోడుగా, పేదల ఆదాయం పెంచి, వారి బతుకులు మార్చే దిశగా ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోను అమలు చేయడమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామన్నారు. నదుల అనుసంధానానికి దేశంలోనే మొదటిసారిగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని, పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని మళ్లీ పట్టాలెక్కించామన్నారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో కృష్ణా డెల్టాలోని లక్ష ఎకరాలకుపైగా ఆయకట్టు స్థిరీకరణకు సాగునీరు అందించామన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో ముందు స్థానంలో ఉంచేందుకు అన్ని ప్రభుత్వ విభాగాల్లో నిర్దేశించిన లక్ష్యాలను వందరోజుల్లో సాధించే దిశగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించామన్నారు.

కౌలురైతులకు రూ.82 కోట్ల పంట రుణాల మంజూరు

ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులకు రూ.2,284 కోట్లు పంట రుణాలుగా అందించామని, 12,205 మంది కౌలు రైతులకు రూ.82 కోట్ల పంట రుణాలుగా అందించామని తెలిపారు. జిల్లాలో మరింత మంది కౌలు రైతులను గుర్తించి, వారికి సాగుదారుల హక్కు పత్రాలను అందించి, పంట రుణాలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సూక్ష్మ సేద్యం పథకంలో 37,500 ఎకరాల్లో బిందు, తుంపర సేద్యానికి రూ.98 కోట్లు సబ్సిడీతో స్ప్రింక్లర్లు అందిస్తున్నామన్నారు. రానున్న వంద రోజుల్లో 12,500 ఎకరాల్లో ఉద్యానవన పంటల విస్తరణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించామన్నారు. జిల్లాలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను 2,66,867 మందికి ప్రతినెలా రూ.114 కోట్లు పెన్షన్లుగా అందిస్తున్నామన్నారు. పేదోళ్ల సొంతింటి కలను సాకారం చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని తెలిపారు. ఇల్లు మంజూరై పట్టాలు పొందిన వారికి పక్కా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. గతంలో టిడ్కో గృహాలు మంజూరై, నిర్మాణ పనులు పూర్తికాని ఇళ్ల నిర్మాణ పనులను 2025, మార్చి నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. 2014 తరవాత ఇళ్లు మంజూరై బిల్లులు చెల్లింపు జరగని ఇళ్లకు సంబంధించి చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన మల్లవల్లి పారిశ్రామికవాడను అభివృద్ధి చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఇసుక అధిక రేట్లతో ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందని, దీంతో నిర్మాణరంగం కుదేలైపోయిందన్నారు. నిర్మాణరంగాన్ని గాడిలోపెట్టి, కార్మికులకు ఉపాధి కల్పించే దిశగా సామాన్యులకు ఉచితంగా ఇసుకను అందిస్తున్నామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 29,156 స్వయం సహాయక సంఘాలకు రూ.1,828 కోట్లు రుణాలుగా అందిస్తున్నామన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలను రూ.మూడు లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచుతామన్నారు. జిల్లాలో అన్నా క్యాంటీన్లు పున్నప్రారంభించి పేదలకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తామన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేలా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో రబీలో రూ. 441 కోట్ల విలువైన రెండు లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించగా, గత ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు రూ.200 కోట్ల తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలను తెలియజేసి, వాటి వినియోగాన్ని అరికట్టడానికి 'నషా ముక్త భారత్ అభియాన్' కార్యక్రమం ద్వారా పాఠశాలలు, కళాశాలల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మాదకద్రవ్యాల సరఫరా, వినియోగంపై ఫిర్యాదులు నమోదు, డి-అడిక్షన్ కేంద్రాల సేవల నిమిత్తం టోల్ ఫ్రీ నంబర్ 14446 ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పేద కుటుంబానికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా వర్తింపజేసి, ప్రతి పౌరునికీ డిజిటల్ హెల్త్ కార్డులు అందిస్తామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వైల్డ్ లైఫ్, అడ్వెంచర్, హెరిటేజ్, ఎకో,టెంపుల్, టూరిజం సర్క్యూట్ ఏర్పాటుచేసి ఉపాధికల్పనకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. పోలవరం ప్రాజెక్ట్ వద్ద రూ.ఐదు కోట్ల 20 లక్షలతో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన అరాచకాలను దృష్టిలో ఉంచుకుని రాజకీయకక్షలు ప్రేరేపించకుండా గ్రామాల్లో, రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పే విధంగా ప్రవర్తించాలని అందరికీ ముఖ్యమంత్రి సూచించారని మంత్రి చెప్పారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ శాఖల్లో మెరుగైన పనితీరు కనబర్చిన 16 మంది జిల్లా అధికారులకు, 242 మంది వివిధ శాఖలకు చెందిన అధికారులకు మంత్రి ప్రశంసాపత్రాలను అందించారు. పలువురు మాజీ సైనికులను మంత్రి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి పురుషోత్తంకుమార్, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, న్యాయమూర్తులు బుల్లి కృష్ణ, ఎస్‌కెఎండిఎ.. పర్వీజ్, జిల్లా న్యాయసేవాధికార సమస్త కార్యదర్శి కె.రత్నప్రసాద్, ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), జిల్లా ఎస్‌పి కె.ప్రతాప్‌శివ కిశోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రీరెడ్డి, డిఆర్‌ఒ డి.పుష్పమణి, ఆర్‌డిఒ ఎన్‌ఎస్‌కె.ఖాజావలీ, డిఆర్‌డిఎ పీడీ విజయరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి

ఆకట్టుకున్న శకటాలు,డాగ్ విన్యాసాలు

వివిధ శాఖలకు సంబంధించిన శకటాలు అందరినీ ఆకట్టుకున్నాయి. గృహ నిర్మాణశాఖ శకటానికి మొదటి బహుమతి, పోలీస్‌శాఖ రూపొందించిన శకటానికి రెండో బహుమతి, వ్యవసాయ శాఖ శకటానికి మూడో బహుమతి లభించింది. పరేడ్ గ్రౌండ్‌లో పోలీస్ శునకాలు రాకీ, బులెట్, యోధలు చేసిన విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

అధికారులపై ఆగ్రహం వ్యక్తచేసి వెళ్లిపోతున్న జెడ్‌పి ఛైర్మన్

పిలిచి అవమానించారు : జిల్లా పరిషత్ ఛైర్మన్ పద్మశ్రీ

స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పిలిచి అవమానించారంటూ జిల్లా ప్రథమ పౌరురాలు, జెడ్‌పి ఛైర్మన్ గంటా ప్రద్మశ్రీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ ఛైర్మన్‌ను వేదికపైకి పిలవకపోవడంపై ఆమె తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. స్వాతంత్ర వేడుకలను సైతం రాజకీయ వేదికగా మార్చేశారంటూ విమర్శించారు. ఎంఎల్‌ఎలు వేదికపై ఆశీనులుకాగా, జెడ్‌పి ఛైర్మన్‌ను పిలవకపోవడం సర్వత్రా చర్చనీయాశంగా మారింది

విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు..

ఏలూరు అర్బన్ : స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఏలూరుకు చెందిన సెయింట్ థెరిస్సా బాలికల పాఠశాల, కైకలూరు చెందిన జాగృతి స్కూల్, ఏలూరుకు చెందిన శర్వాణి పాఠశాల, సురేష్ చంద్ర బహుగుణ పోలీస్ స్కూల్, కలిదిండి ఇంగ్లీష్ మీడియం స్కూల్, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ ఏలూరు చెందిన విద్యార్థులు వివిధ దేశభక్తి గీతాలపై చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే గోపన్నపాలెం ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ విద్యార్థులు చేసిన విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా మాల్కంబ్ విన్యాసాలు, పోలీసు శాఖకు చెందిన డాగ్ స్క్వాడ్ శ్లోకాలు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాల్లో కొన్ని ఆకట్టుకునేలా ఉంటే, కొన్ని పేలవంగా ఉన్నాయి. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎద్దుల బండ్లపై ధాన్యం బస్తాలు వేసి చేసిన ప్రదర్శన చాలా ఆకట్టుకుంది.

ద్వాబా వీడీకి పురస్కారం అందజేస్తున్న మంత్రి పార్థసారధి

విశిష్ట సేవలకు గుర్తింపు

పలువురికి పురస్కారాలు, ప్రశంసాపత్రాలు అందజేత



పురస్కారం అందుకుంటున్న అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్

ప్రజాశక్తి - చింతలపూడి

విశిష్ట సేవలందించినందుకు మండలంలోని పలువురు అధికారులు ఉత్తమ పురస్కారం అందుకున్నారు. చింతలపూడి డిప్యూటీ తహశీల్దార్ షేక్ షకీలున్నిసా, కానిస్టేబుల్ వినోద్, ఎఎన్‌ఎం ఝాన్సీలకు మంత్రి పార్థసారధి, కలెక్టర్ వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి, జిల్లా జడ్జి సి.పురుషోత్తంకుమార్, ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ ఉత్తమ సేవా పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

ఏలూరు సిటీ :ఏలూరు నగర పాలక సంస్థలో పనిచేస్తున్న అధికారులు అడిషనల్ కమిషనర్ చంద్రయ్య, హెల్త్ ఆఫీసర్ మాలతి, ఇంజినీరింగ్ విభాగం నుంచి ఎస్ఇ వెంకటేశ్వరరావు, డిఇ కొండలరావులు విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రశంసాపత్రాలు అందించారు. 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి కొలుసు పార్థసారధి, కలెక్టర్ వెట్రిసెల్వి చేతులు మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

నూజివీడు టౌన్ :విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నూజివీడు రూరల్ సిఐ కొప్పిశెట్టి రామకష్ణకు మంత్రి కొలుసు పార్థసారధి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

దెందులూరు : ఏలూరు అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ బి.రమేష్, దెందులూరు ఎస్ఐ స్వామి వీరు ఎక్కడ పనిచేసినా తమ వృత్తిల్లో నిమగ్నమైపోతుంటారు. వార్డెన్‌గా బి.రమేష్ ఏలూరు, కొవ్వలి, వేలేరుపాడు, కూచింపూడి ప్రాంతాల్లో పనిచేశారు. చక్కని సౌకర్యాలు, భోజన వసతి కల్పించడంతో పాటు విద్యార్థులతో మమేకమై వంద శాతం ఫలితాలు సాధించడంలో సఫలీకృత మాయ్యారు. ఇటీవల ఏలూరు ఎఎస్‌డబ్ల్యూగా బాధ్యతలు స్వీకరించిన ఆయన తన పరిధిలోని వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించ డంతో పాటు, ఉత్తమ విద్యా బోధనకు కృషి చేస్తున్నారు. అయన సేవలకు ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రానికి ఎంపికయ్యారు.

ఎస్ఐ స్వామి జిల్లాలో అనేక పోలీస్ స్టేషన్లలో పనిచేశారు. ఉద్యోగం అంటేనే చాలంజింగ్‌గా తీసుకుని వృత్తి నిబద్ధతతో పనిచేయడం అలవర్చుకున్నారు. ఎంత క్లిష్టమైన సమస్య అయినా అవలీలగా ఛేదించడం అలవర్చుకున్నారు. ఇప్పటికే అనేక అవార్డులు, రివార్డులు సాధించారు. ఇటీవల అందించిన సేవలకు మంత్రి కొలుసు పార్థసారధి చేతుల మీదుగా ఉత్తమ ఎస్ఐ ప్రశంసాపత్రం ఎందుకున్నారు.



పురస్కారం అందుకుంటున్న దెందులూరు ఎస్ఐ స్వామి



పురస్కారం అందుకుంటున్న విఆర్ఒ యశోధ

ఆగిరిపల్లి : జిల్లా ఉత్తమ వేల్ఫేర్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్‌గా మండల పరిధిలోని కృష్ణవరం గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న పిట్ట గోవింద ప్రశంసాపత్రం అందుకున్నారు. 78 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి చేతుల మీదుగా ఈ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామ సర్పంచి కమ్మిలి జ్యోతి రాంబాబు, పలువురు అధికారులు అభినందించారు.

ముసునూరు : చింతలవల్లి విఆర్ఒ యశోధ ఉత్తమ గ్రామ రెవెన్యూ అధికారిగా పురస్కారం అందుకున్నారు.స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని కలెక్టరేట్‌లో కలెక్టర్ వెట్రిసెల్వి, మంత్రి కొలుసు పార్థసారధి చేతులమీదగా ఈ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా యశోధను తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, మండల ప్రజలు అభినందించారు.

ప్రాథమిక విద్యపై ఆందోళన..!

- మండలంలోని 8 పాఠశాలల్లో పదిలోపే విద్యార్థులు
- సర్దుబాటు పేరుతో ఏడుగురు ఉపాధ్యాయుల తరలింపు
- విద్యార్థుల పెంపుపై దృష్టి సారిస్తేనే ప్రభుత్వ విద్య బలోపేతం

ప్రజాశక్తి - భీమడోలు

మండలంలోని ప్రభుత్వం ప్రాథమిక విద్యపై ఆందోళన నెలకొంది. పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. విద్యాశాఖ చేపట్టిన ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియలో ఈ విషయం వెలుగుచూసింది. మండల పరిధిలోని 44 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో ఎనిమిది పాఠశాలల్లో పదిలోపే విద్యార్థులు ఉన్నారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల నిష్పత్తి మేరకు ఏడుగురు ఉప్యాయులను ఏలూరు డివిజన్ స్థాయిలో సర్దుబాటు చేయాల్సి ఉంటుందని అధికారులు అంటున్నారు. అక్కడ సైతం ఖాళీలు లేకుంటే జిల్లా స్థాయిలో సర్దుబాటు చేయనున్నట్లు చెబుతున్నారు. మండలంలో ఒక విద్యార్థి మాత్రమే ఉన్న పాఠశాలలు రెండు ఉన్నాయి. వీటిలో ఒక పాఠశాలలో మానసిక వైకల్యం గల విద్యార్థి ఉన్నారు. ఇదే తరహాలో పది మందికి తక్కువగా గల విద్యార్థులున్న పాఠశాలలు ఎనిమిది వరకూ ఉన్నట్లు తేలింది. ప్రభుత్వం పది మంది విద్యార్థులకు తక్కువ గల పాఠశాల విద్యార్థులను సమీపంలోని ఇతర పాఠశాలలో విలీనం చేస్తే పాఠశాలలు మూతపడే అవకాశం ఉంది. సర్దుబాటు చేయాల్సిన ఉపాధ్యాయుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఇక సదాశివపురంలోని పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య సున్నాగా నమోదు కావడంతో, అక్కడ పనిచేస్తున్న ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయుని సేవలను వేరే విధంగా విద్యాశాఖ వినియోగించుకుంటుంది. ఈ మేరకు మండలంలో ఎవరైనా ఉపాధ్యాయులు సెలవు పెడితే ఆయన స్థానంలో పనిచేయటానికి సర్దుబాటు ఉపాధ్యాయునిగా ఆయన సేవలను వినియోగించుకుంటున్నారు. ఒకరు లేదా ఇద్దరు మాత్రమే విద్యార్థులు గల పాఠశాలలు వడ్డిగూడెం, సాయం పాలెం, పొలసానిపల్లిలో ఉన్నాయి. వీరిని కూడా పది మంది విద్యార్థులు గల పాఠశాలలతో కలిపి లెక్కకడితే మండలంలో మూతపడే పాఠశాలలు మరింత పెరిగే అవకాశం ఉంది. రూ.లక్షల వ్యయంతో నిర్మించిన పాఠశాలల భవనాలు నిరుపయోగంగా మారే అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నాయి. ఈ మేరకు మండలంలోని అన్ని పాఠశాలలు పూర్తిస్థాయిలో పనిచేయాలంటే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగాల్సి ఉంది. ఉపాధ్యాయులు, ప్రముఖులు, అధికారులు, విద్యా కమిటీలు తమ వంతు సహకారాన్ని అందజేయాల్సిన అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

దెందులూరు గ్రామ పంచాయతీ పరిశీలన

ప్రజాశక్తి - దెందులూరు

ఏలూరు జిల్లా దెందులూరు గ్రామ పంచాయతీని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తుతిక శ్రీనివాస విశ్వనాధ్ సందర్శించారు. ఏలూరు జిల్లాలోనే ఎంతో నిబద్ధత కలిగి అత్యుత్తమ ప్రతిభ కనబర్చి గురువారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ అని ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న వెంటనే ఆయన దెందులూరులో శానిటేషన్ పనులపై ఆకస్మిక తనిఖీ చేశారు. దీంతో పాటు స్వాతంత్ర దినోత్సవ వేడుకల పరిశీలన, గ్రామ సభల నిర్వహణను ఆయన పరిశీలించారు. జిల్లా గ్రామ పంచాయతీ అధికారితో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, విస్తరణ అధికారి, దెందులూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న డిపిఒ

రూ.20 కోట్లతో నూజివీడు అభివృద్ధి

మంత్రి కొలుసు పార్థసారధి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు నియోజకవర్గాన్ని రూ.20 కోట్లతో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. నూజివీడు టిడిపి కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. టిడిపిలో విశిష్ట సేవలందించిన సీనియర్ కార్యకర్తలు, నాయకులను సన్మానించారు. పదో తరగతిలో 599 మార్కులు సాధించిన చిన్నారిని ఘనంగా సత్కరించి రూ.పది వేల ఆర్థిక సాయం అందించారు. పలు ప్రభుత్వ రంగాల్లో విశిష్ట సేవలందించిన విశ్రాంత ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా అందుబాటులో ఉన్న రూ.20 కోట్ల నిధులతో నియోజకవర్గంలో ముఖ్యమైన మౌలిక సదుపాయాలు తక్షణమే చేపడతామన్నారు. ముఖ్యంగా రహదారులు, డ్రెయినేజీ, తాగునీరు, శానిటేషన్ పనులు తక్షణమే చేపడుతున్నట్లు తెలిపారు. నూజివీడు మామిడి రైతులకు అధునాతన సదుపాయాలతో మార్కెట్ యార్డు నిర్మిస్తున్నట్లు చెప్పారు. రూ.రెండు కోట్లతో పట్టణంలో రోడ్లు, డ్రెయినేజీ, శానిటేషన్ పనులు రానున్న మూడు మాసాల్లో పూర్తిచేస్తామన్నారు. చాట్రాయి మండల ప్రజల తాగునీటి సమస్యను తమ్మిలేరు నీటిని రప్పించి తక్షణమే పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో, జిల్లాలో, నియోజకవర్గంలో అనేక పరిశ్రమలు నెలకొల్పుతున్నామన్నారు. నూజివీడు నియోజకవర్గంలో రంగుల పరిశ్రమ, అశోక్ లేలాండ్, సాఫ్ట్‌వేర్ పరిశ్రమలు త్వరలో నిర్మిస్తున్నట్లు చెప్పారు. తద్వారా అనేక మందికి ఉపాధి అవకాశాలు వచ్చి నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. నామినేటెడ్ పదవులు పార్టీలో పనిచేసిన సీనియర్ నాయకులు, 40 ఏళ్ల నుంచి అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు తగిన స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు సిహెచ్.దుర్గాప్రసాద్, సెక్రటరీ పి.నాగేశ్వరరావు, జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎట్‌హోమ్ కార్యక్రమంలో కలెక్టర్ వెట్రిసెల్వి

ఉత్సాహంగా, ఉల్లాసంగా 'ఎట్ హోమ్'

ప్రజాశక్తి - ఏలూరు

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం ఎట్ హోమ్ కార్యక్రమం కార్యక్రమం చక్కని ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. పలువురు జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారిని కలెక్టర్ కె.వెట్రిసెల్వి దంపతులు సాదారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంగీత, నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎంతో ఉల్లాసపరిచాయి. కార్యక్రమాలలో జిల్లా అధికారులు సరదాగా, ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. ఎస్‌పి కె.ప్రతాప్‌శివకిషోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, అడిషనల్ ఎస్‌పి స్వరూపరాణి, జిల్లా రెవెన్యూ అధికారి డి.పుష్పమణి, డిఎఫ్ఒ రవీంద్రధామ, ఆర్‌డిఒలు ఎన్‌ఎస్‌కె.ఖాజావలీ, వై.భవానీశంకరి, కె.అద్దయ్య, సెబ్ జాయింట్ డైరెక్టర్ ఎన్.సూర్యచంద్రరావు, డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ ఆర్.విజయరాజు, జెడ్‌పి సిఇఒ కెఎస్‌ఎస్.సుబ్బారావు, డిపిఒ తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్, డిఇఒ ఎస్.అబ్రహం, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్‌కె.హబీబ్ బాషా, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ సాల్మన్‌రాజు, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, గృహ నిర్మాణ శాఖ పీడీ, ఉద్యాన శాఖ డిడి రామ్మోహన్, ఐసిడిఎస్ పీడీ పద్మావతి, డిఎఫ్ఒ హిమశైలజ, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి పుష్పాలత, బిసి వెల్ఫేర్ అధికారి నాగరాణి, ఎపిఐఐసి జెడ్ ఎం కె.బాబ్జీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కృపావరం, డిఐఒ డాక్టర్ నాగేశ్వరరావు, పశు సంవర్ధక శాఖ జెడి నెహ్రూబాబు, సివిల్ సప్లైస్ డిఎం మంజుభార్గవి, డిసి పిఒ సూర్య చక్రవేణి పాల్గొన్నారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు బయో డైవర్సిటీపై నిర్వహించిన పోటీల్లో వక్తృత్వ విభాగంలో ఎస్ఇఎస్‌డిఎం స్కూల్‌కు చెందిన వై.దివ్యశ్రీ, శార్వాణి స్కూల్‌కు చెందిన టి.హాస్యసుమ, గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన పి.జెస్సికా, డిబేట్ కాంపిటీషన్‌లో కెకెఆర్ గౌతమ్ స్కూల్‌కు చెందిన పి.ఎలిష, కస్తూరిబా స్కూల్‌కి చెందిన బి.శ్వేత, లిటిల్ బడ్స్ స్కూల్‌కి చెందిన పి.ఎలీషా, షార్ట్ ఫిలిం విభాగంలో పల్లెర్లమూడి జెడ్‌పి హైస్కూల్‌కి చెందిన పి.మౌనిక, శర్వాణి స్కూల్‌కి చెందిన డి.కుసుమ, కైకరం జెడ్‌పి హైస్కూల్‌కి చెందిన బి.దేవినాగలక్ష్మి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు. వీరికి కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి సర్టిఫికెట్లు, మెమోంటోలు అందించారు. వీరితో పాటు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న బాలికలకు మెమోంటోలు అందించారు.



సీనియర్ నాయకులను సత్కరిస్తున్న మంత్రి పార్థసారధి

వివక్ష చూపడం తగదు

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

రెడ్డి గణపవరం జెడ్పి ఉన్న పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్‌తో కాకుండా టిడిపికి చెందిన వ్యక్తితో జాతీయ జెండా ఆవిష్కరించడం సరికాదని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ అన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ దళితుడు అవ్వడంతో ఆయనను కాదని కూటమి ప్రభుత్వం ఇచ్చిన జిఒను కూడా లెక్క చేయకుండా రెడ్డి గణపవరం టిడిపి నాయకులు ప్రవర్తించారన్నారు. మా నాయకులను జెండా ఎగరేయనివ్వండని టిడిపి నాయకులు ఆదేశాలు జారీ చేశారన్నారు. దిక్కుతోచని స్థితిలో పాఠశాల యాజమాన్యం టిడిపి నాయకులను ఆహ్వానించి జాతీయ జెండాను ఎగురవేశారన్నారు. విద్యా కమిటీ ఛైర్మన్ ఎస్‌సి అని వివక్ష చూపించారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించిన తెలుగుదేశం నాయకులుపై ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. చట్టానికి వ్యతిరేకంగా జాతీయ జెండా ఎగరేసినవారి పైన చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, విద్యాశాఖాధికారులు సుమోటోగా కేసు నమోదు చేయించాలని డిమాండ్ చేశారు.

పారిశుధ్య కార్మికులకు సత్కారం

ప్రజాశక్తి - పోలవరం

మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పోలవరం మండలంలో డిఎస్‌పి కార్యాలయం, మండల ప్రజాపరిషత్, తహశీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, విద్యాశాఖ, ఇంజినీరింగ్ కార్యాలయాల సముదాయం, ఎస్‌ఐబి కార్యాలయం, బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం, పోలవరం, పట్టిసీమ, కొత్తపట్టిసీమ, గూటాల, ఇటుకలకోట, వింజరం, చేగొండపల్లి, ప్రగడపల్లి, జిల్లెల్లగూడెం, ఎల్‌ఎన్‌డిపేట, కోండ్రుకోట, గెడ్డవల్లి సచివాలయాల వద్ద, మండలంలో అన్ని పాఠశాలల వద్ద, ప్రభుత్వ సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక పాఠశాలల వద్ద జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పోలవరం, కొత్త పట్టిసీమ సచివాలయాల వద్ద సీనియర్ పారిశుధ్య కార్మికులను సన్మానించి వస్త్రాలు, నిత్యావసరాలు పంపిణీ చేశారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అడిషనల్ ఎస్‌పి ఎన్.సూర్యచంద్రరావు, అన్నారు. ఎస్ఇబి సూపరింటెండెంట్ కె.రామకృష్ణ అన్నారు. పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపల్స్, టీచర్లతో కలిసి పోలీసు, ఆర్‌టిఎ అధికారులతో గురువారం అవగాహనా కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇబి సిఐ వెంకటరమణ, నూజివీడు పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రహదారులకు మరమ్మతులు

ప్రజాశక్తి - కుక్కునూరు

కుక్కునూరు ప్రధాన అంతర్గత రహదారులపై గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని టిడిపి కూటమి నాయకులు చేపట్టారు. రహదారులపై గోతులతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతల్లో వర్షపు నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. దీంతో టిడిపి నేత ములిశెట్టి నాగేశ్వరరావు, జనసేన మండలాధ్యక్షుడు ములిశెట్టి యుగంధర్, బిజెపి మండల బాధ్యులు, కూటమి యువత, మహిళా ఇతర అనుబంధ సంఘాల సహకారంతో రహదారులపై గుంతలు పూడ్చే పనులు చేపట్టారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


ప్రిన్సిపల్ బ్రాహ్మణేశ్వరమ్మను సత్కరిస్తున్న ఎస్ఎంసి సభ్యులు

ప్రిన్సిపల్ బ్రాహ్మణేశ్వరమ్మకు సత్కారం

ప్రజాశక్తి - చింతలపూడి

నాగిరెడ్డిగూడెం బాలికల గురుకుల పాఠశాల విద్యార్థుల అభ్యున్నతికి ప్రిన్సిపల్ ఎం.బ్రాహ్మణేశ్వరమ్మ చేస్తున్న కృషి అభినందనీయమని పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ జి.నాగరాజు కొనియాడారు. పదో తరగతిలో పది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించారు. ఇందుకు కృషి చేసిన ప్రిన్సిపల్ బ్రాహ్మణేశ్వరిని గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయుల సహకారంతో తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు విద్యార్థులకు అందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. పాఠశాలలో అభివృద్ధికి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.లక్ష్మీకుమారి, ఝాన్సీ, వైస్ ఛైర్మన్ లలిత, కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, పరమేష్, సతీష్, లావణ్య, రమాదేవి, నాగేశ్వరి, పావని పాల్గొన్నారు.

విద్యా ఉపకరణాలు అందజేత

ప్రజాశక్తి - ఉంగుటూరు

అక్కుపల్లి గోకవరం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామస్తుల సహకారంతో పలు విద్యా ఉపకరణాలు గురువారం అందించారని ప్రధానోపాధ్యాయుడు దుప్పల ఆనందరావు వెల్లడించారు. నెక్కంటి వెంకటేశ్వరరావు రూ.పది వేలతో జామెంట్రీ బాక్సులు, ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు అందించారు. చిలుకూరి వెంకటగిరి రూ.వెయ్యితో క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు. తమ్మినీడి వీర్రాజు, మిద్దే చిన్నా రెండు సీలింగు ఫ్యాన్లు అందించారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మన్నె వెంకన్న చౌదరి రూ.500 పారితోషికం అందించారని హెచ్‌ఎం వెల్లడించారు.

హాస్టల్‌లో 'శక్తి సూపర్ స్త్రీ'

ప్రజాశక్తి - దెందులూరు

జాతీయ యువజన కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న శక్తి సూపర్ స్త్రీ కార్యక్రమాన్ని గురువారం చాటపర్రు అంధ బాలికల వసతి గృహంలో నిర్వహించారు. జాతీయ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు బివి.శ్రీనివాస్, ఇన్‌ఛార్జి కృష్ణ అల్వార్, ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయల్ సతీష్ ఆధ్వర్యంలో శక్తి సూపర్ స్త్రీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, ఆర్గనైజేషన్ బట్టు శ్రీకాంత్, బొందిలి రామ్‌సింగ్, సూపర్ శక్తి స్త్రీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సరస్వతి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గోపీ, రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి రాయల్ సతీష్, శ్రీమూర్తులు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

బాల్య వివాహం నిలుపుదల

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని గురజ గ్రామంలో బాలికకు వివాహం చేస్తున్నారన్న సమాచారం పోలీసులకు తెలియడంతో పోలీసులు వెంటనే స్పందించి ఆ వివాహన్ని నిలువుదల చేశారు. గురజ వేణుగోపాలస్వామి ఆలయంలో బాల్య వివాహం జరుగుతుందని వచ్చిన సమాచారంపై ఎస్ఐ డి.వెంకట్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి వెళ్లి విచారణ చేయగా, పెళ్లికూతురు వయసు 17 సంవత్సరాల రెండు నెలలు అని తెలిసింది. దీనిపై ఇరు వర్గాల వారికి కౌన్సెలింగ్ ఇచ్చి పెళ్లిని ఆపినట్లు పోలీసులు తెలిపారు.

అదృశ్యమైన వివాహిత మృతి

ప్రజాశక్తి- ముదినేపల్లి

ముదినేపల్లిలోని వివాహిత అదృశ్య ఘటన విషాదంగా ముగిసింది. ఈ నెల ఎనిమిదో తేదీ ఇంటి నుంచి బయటకు వెళ్లిన ముదినేపల్లికి చెందిన కోడే మహాలక్ష్మీభవాని (32) తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు బంధువులు గాలించినా ఆచూకీ దొరకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా, దర్యాప్తులో భాగంగా పోలీసులు సిసి ఫుటేజ్ ఆధారంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం సమీపంలో రైవసు కాలువలో దూకినట్లు గుర్తించారు. కాలువ లాకులు వద్ద పోలీసులు పరిశీలించగా మహాలక్ష్మి భవాని మృతదేహం కనిపించింది. ఈ విషయం పోలీసులు బంధువులకు తెలియ జేయడంతో బంధువులు వచ్చి మృతదేహం మహాలక్ష్మి భవానిదేనని గుర్తించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా కోర్టు ప్రాంగణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పురుషోత్తం కుమార్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించి అనంతరం త్రివర్ణ ప్రతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు జిల్లా జడ్జి, న్యాయమూర్తులు, న్యాయవాదులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ఏలూరు జిల్లా కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని సుందరయ్య గ్రంథాలయం నిర్వాహకులు, మాజీ కౌన్సిలర్ కంది విశ్వనాథం ఆవిష్కరించారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, లౌకికవాదానికి కట్టుబడి ఉంటామని ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా రెడ్‌క్రాస్ కార్యాలయంలో ఛైర్మన్ బివి.కృష్ణారెడ్డి జెండాను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా అంబికా సంస్థల అధినేత అంబికా కృష్ణ హాజరయ్యారు. రెడ్‌క్రాస్ ఉద్యోగులకు, ఎఎన్‌ఎం నర్సింగ్ విద్యార్థినులకు ముందస్తుగా నిర్వహించిన పలు సాంస్కృతిక, ఆటల పోటీల్లో గెలుపొందిన ఉద్యోగులు విద్యార్థినులకు అంబికా కృష్ణ, కృష్ణారెడ్డి చేతులమీదుగా బహుమతులు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. పాత బస్టాండ్ సెంటర్ దగ్గర త్రిచక్ర ఆటో స్టాండ్ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత ఏలూరు జిల్లా ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి జె.గోపీ జెండా ఆవిష్కరించారు. హిందూ యువజన సంఘం (వైఎంహెచ్ఎ) ఏలూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం స్ఫూర్తి భవనంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఏలూరు సిటీ : అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగించాలని ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ప్రాంగణంలో జెండా వందన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉత్తమ ఉద్యోగులు 31 మందికి ప్రశంసాపత్రాలను అందించారు. కార్పొరేషన్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న వికలాంగురాలు మల్లేశ్వరికి ట్రై సైకిల్ అందించారు. తొలుత అందరూ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్స్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, డిప్యూటీ మేయర్లు గుడిదేశీ శ్రీనివాసరావు, నూకపేయి సుధీర్‌బాబు, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఏలూరు పంపుల చెరువు వద్ద మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ఉద్యోగ, సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎంఎల్ఎ బడేటి చంటి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేశారు.

ఏలూరు పబ్లిక్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు గుండపనేని రవీంద్రనాథ్, సిఐ మురళీకృష్ణ హాజరయ్యారు. జెండా వందనం అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఛైర్ పర్సన్ కుసుమ, కరస్పాండెంట్ సోము సుధాకర్, ఎజిఎం కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఏలూరు : స్థానిక పడమరవీధిలోని లిటిల్ బడ్స్ స్కూల్‌లో జెండా వందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 16వ డివిజన్ కార్పొరేటర్ జిజ్జువరపు విజయనిర్మల రమేష్ హాజరయ్యారు. మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులు వారి జీవిత చరిత్రలు, స్వాతంత్ర్య ఉద్యమ ఘట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల వేషధారణలు, పాటలు, నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

స్థానిక 15వ డివిజన్ ఆముదాల అప్పలస్వామి కాలనీలో ఉన్న దక్షిణపు వీధి నగరపాలక ప్రాథమికోన్నత పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు కోపరేటర్ మెంబర్ డాక్టర్ తేజ సూరత్ బిస్కెట్లు, బహుమతులను అందించారు. ఆయన ఈ విధంగానే ప్రతిఏడాది అందిస్తున్నారు. ఈ ఏడాది కూడా అందించి తన తోడ్పాటును పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిఎంసి ఛైర్మన్ వైస్ ఛైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ఏలూరు : మాట్లాడుతున్న ఎస్ఎంఆర్ పెదబాబు


దెందులూరులో...

ఏలూరు పబ్లిక్ స్కూల్లో...

టి.నరసాపురంలో...

స్థానిక గాంధీనగర్ న్యూజనరేషన్ పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను కరస్పాండెంట్ ఎన్‌ఆర్‌కెఎ.ప్రసాద్, డాక్టర్ వంకల గౌతమ్ ఆవిష్కరించారు. చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

నిడమర్రు : చిననింద్రకొలను హైస్కూల్‌లో ఎంఎల్ఎ ధర్మరాజు ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి జాతీయ జెండా పతాకావిష్కరణ చేశారు. తొలుత స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్కూల్లో మెరిట్ విద్యార్థులకు మెమెంటోలను అందించారు. నిడమర్రు ప్రజాసంఘాల కార్యాలయంలో భువన పల్లిలో సిపిఎం మండల కన్వీనర్ నారపల్లి రమణారావు జాతీయ జెండా ఎగురవేశారు.

ముసునూరు : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ జి.రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండా దుర్గాభవాని వెంకటరావు, వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన, ఎంపిటిసి సభ్యులు చీలి లక్ష్మి, ఎంపిడిఒ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కె.సాయిరాం, సీనియర్ అసిస్టెంట్ ఎస్.శ్రీనివాసరావు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.రాజకుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పి.వాసు, గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచి కొండేటి విజయలక్ష్మి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ ఛైర్మన్ నక్క యోహన్, ఉప ఛైర్మన్ దీప్తి, ఎపి గురుకుల పాఠశాలలో విద్యా కమిటీ ఛైర్మన్ సాయల పంగిడియ్య, ప్రధానోపాధ్యాయులు కె.ప్రవీణ, కాట్రేనిపాడులో సర్పంచి గద్దల సుహాసిని మోహన్‌రావు, వేల్పుచర్లలో ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్ జెండా వందన కార్యక్రమం నిర్వహించారు.

దెందులూరు : దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి, గారపాటి హైమవతి దేవి విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం బాల బాలికలకు మిఠాయిలు అందించారు. దెందులూరులోని సిహెచ్‌సిలో ఎంఎల్ఎస్‌సి ట్రస్ట్ ఛైర్మన్ మద్దిపాటి రామ్మోహన్‌రావుతో కలిసి జెండా ఆవిష్కరించారు. అనంతరం పలు అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురిని పరామర్శించారు.

నూజివీడు టౌన్ : వైసిపి ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. నూజివీడు పట్టణ మున్సిపల్ ఛైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ పట్టణ ప్రధాన కూడల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. నూజివీడు సిఐటియు కార్యాలయంలో నేత ఎన్ఆర్.హనుమాన్లు జెండా ఆవిష్కరించారు. సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఆర్‌డిఒ భవానీశంకరి జెండా ఎగురవేశారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందించారు. పట్టణంలో టిడిపి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జాతీయ జెండా ఎగురవేసి బైక్ ర్యాలీ నిర్వహించారు. నూజివీడు ఆర్‌జియుకెటిలో నిర్వహించిన వేడుకలకు డైరెక్టర్, ప్రొఫెసర్ ఎం.చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ జెండాను ఎగురవేసి అనంతరం ఎన్‌సిసి క్యాడెట్‌ల గౌరవ వందనం స్వీకరించారు. నూజివీడు ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సింగ్ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 30 మంది ఆర్‌జియుకెటి విద్యార్థులు రక్తదానం చేశారు.

కుక్కునూరు : తహశీల్దార్, ఎంపిడిఒ, అటవీ శాఖ కార్యాలయాల్లో, పోలీస్ స్టేషన్‌లో, సచివాలయంలో, ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం దేశ స్వాతంత్ర పోరాటాలో పాల్గొన్న నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చేబ్రోలు గీతావాణి, సర్పంచి రావు మీనా, ఎంపిటిసి సభ్యులు మొలిశెట్టి నాగేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు, పులు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎంఎల్ఎ చిర్రి బాలరాజు జెండా ఎగురవేశారు. స్వాతంత్ర సమర యోధుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కోర్స పోసమ్మ ఆధ్వర్యంలో, జెడ్‌పిహెచ్ పాఠశాలలో హెచ్‌ఎం చంద్రావతి అధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. దర్భగూడెం సచివాలయం వద్ద సర్పంచి సున్నం ఉషారాణి, జీలుగుమిల్లి ఆటో యూనియన్ అధ్వర్యంలో, స్థానిక బస్ షెల్టర్ వద్ద ఆర్యవైశ్య సంఘం, వర్తక సంఘం, ప్రాంతీయ పశు వైద్యశాలలో సహాయ సంచాలకులు సాయి బుచ్చారవు, పి.అంకంపాలెంలో ఎంపిటిసి నాలి శ్రీను ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.

చింతలపూడి : తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ వద్ద సిఐ సుధాకరరావు జెండా ఎగురవేశారు. చింతలపూడి మున్సిపల్ కమిషనర్ రాజు జాతీయ జెండా ఎగురవేశారు. మండలంలోని పాఠశాలల్లో, కళాశాలల్లో గ్రామ సచివాలయాల్లో, పంచాయతీ కార్యాయాల వద్ద జాతీయ జెండా ఎగురవేశారు.

కొయ్యలగూడెం : పరింపూడి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఎస్ఎంసి ఛైర్మన్ శీలామంతుల సత్యవతి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన మొదటి నలుగురికి పాఠశాల తరపున మెడల్స్, మొమెంటోస్ అందించారు. తెలుగు, హిందీ, సైన్స్ సబ్జెక్టుల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు నగదు బహుమతులు అందించారు. కొయ్యలగూడెం శ్రీజివి రామరత్నం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, వైజాగ్ హోమియోపతి సభ్యులు కలిసి పదో తరగతి ప్రథమ స్థానం సాధించిన రామానుజపురం జనని అభినందిస్తూ రూ.ఐదు వేల నగదు బహుమతి, మెమెంటో అందించారు. మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలో ప్రతి గ్రామంలో ప్రభుత్వ స్కూల్స్ వద్ద, పంచాయితీ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు.

భీమడోలు : తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ పి.ధర్మరాజు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామపంచాయతీకి చెందిన పారిశుధ్య కార్మికులను సత్కరించారు. భీమడోలు హైస్కూలు, మానవత కార్యాలయాల వద్ద కార్యక్రమా లను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ, టిడిపిల ఆధ్వర్యంలో వేరువేరుగా కార్యక్ర మాలు చేపట్టారు. గుండుగొలను గ్రామపంచాయతీ కార్యదర్శి మురళీ, సర్పంచి లక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పలు కార్యక్రమాలు చేశారు. పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. పొలసానిపల్లి గ్రామ సర్పంచి షేక్ రహీమా బేగం హసేన, గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో పారిశుధ్య కార్మికులను సత్కరించారు. మండలంలోని పలు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు.

నూజివీడులో...

నిడమర్రులో...

పోలవరంలో...

బుట్టాయగూడెం : విద్యా రోహిణి పబ్లిక్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వెయ్యి అడుగు ల జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద జనసేన నాయకులు కరాటం సాయి, చంద్రమోహన్ జెండాను ఆవిష్కరించారు.

ఆగిరిపల్లి : తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ పిఎన్‌వి.ప్రసాద్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద జెడ్‌పిటిసి పి.వీరబాబు, బస్టాండ్ సెంటర్ వద్ద ఎఎస్ఐ తఫ్వీర్ నాయక్, వెలుగు కార్యాలయం వద్ద ఎపిఎం బి.రామకృష్ణ, మెయిన్ సెంటర్ వద్ద ఉన్న గాంధీ, పొట్టి శ్రీరాముల విగ్రహాల వద్ద గ్రామ సర్పంచి లక్ష్మీ విక్టర్‌బాబు, కుశలవ కంపెనీ వద్ద సిఐటియు నాయకులు చంటి, ఎస్‌వి స్కూల్ వద్ద కరస్పాండెట్ శ్రీనివాసరెడ్డి, హైస్కూల్ వద్ద ఎస్ఎంసి ఛైర్మన్ ఎ.నరేష్, వేదపాఠశాలల్లో ఎస్.శర్మ, ఆగిరిపల్లి పిఎసిఎస్ వద్ద లక్ష్మీవిక్టర్‌బాబు, తోటపల్లిలో సర్పంచి ఎ.శ్రీపద్మ, పిన్నమరెడ్డిపల్లిలో సర్పంచి జె.భూషణం, నరశింగపాలెంలో ప్రకాశం, ఈదరలో ఎ.సురేష్‌బాబు, జూనియర్ కాలేజీలో ప్రిన్సిపల్ కె.యో హన్, ఆగిరిపల్లి పిహెచ్‌సిలో వైద్యాధికారి జగన్మోహన్‌రావు, ఈదర పిహెచ్‌సిలో వైద్యాధికారి నాగజ్యోత్సలు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జెడ్‌పిటిసి పి.వీరబాబు మండల పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటారు.

ఉంగుటూరు : తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల వద్ద జెండాను ఎంఎల్ఎ ధర్మరాజు ఎగురవేశారు. తహశీల్దార్ పి.సతీష్, ఎంపిపి గంటా శ్రీలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు, విఆర్‌ఒలు, రేషన్ డీలర్లు, విద్యార్థులు,ఉపాధ్యాయులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ముదినేపల్లి : మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సుభాని జెండా ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ డి.వెంకట్‌కుమార్, ఐటిఐ వద్ద ప్రిన్సిపల్ కె.సత్యనారాయణ, వడాలి జెడ్‌పి హైస్కూల్లో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, ముదినేపల్లి గ్రామపంచాయతీ వద్ద సర్పంచి నిమ్మగడ్డ కైకమ్మ, అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల వద్ద ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్, అన్ని గ్రామ పంచాయతీల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పలు పాఠశాలల్లో ఆటలు పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించి మిఠాయిలు పంచారు.

జీలుగుమిల్లిలో...


కలిదిండిలో...

కొయ్యలగూడెంలో...


ముసునూరులో...

చాట్రాయి : పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కెసిహెచ్.స్వామి, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో, జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపిపి లంక నిర్మల జెండా ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ డి.ప్రశాంతి జెండా ఆవిష్కరించారు. గ్రామ సచివాలయం వద్ద గ్రామ సర్పంచి దామెర ఉష జెండా ఆవిష్కరించారు.

టి.నరసాపురం : స్థానిక ఎంపిడిఒ, తహశీల్దార్, పంచాయతీ కార్యాలయాల్లో, బండివారిగూడెం జెడ్‌పి హైస్కూల్, తిరుమలదేవిపేట ఎంపియుపి పాఠశాలల్లో ఎంపిపి, ఎస్ఎంసి ఛైర్మన్లు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తిరుమలదేవిపేటలో పాఠశాల స్థలదాతను టిడిపి నాయకులు తోట లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సన్మానించారు. ఆయా పాఠశాలలో ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు.

మండలంలోని బండివారిగూడెం మండల పరిషత్ ప్రథమికోన్నత పాఠశాలలో చదువుతున్న నలుగురు విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.బాజా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దుస్తులు పంపిణీ చేశారు. గత 17 ఏళ్లుగా ప్రతి ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం రోజున పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నాళం టిరిషా, కాశీ దంపతులు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసి ఛైర్మన్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కలిదిండి : ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్‌లో జాతీయ జెండా ఎగురవేశారు. ఇటీవల గాయపడిన అబ్దుల్ కలీంకు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రూ.ఐదు వేలు ఆర్థిక సాయం అందించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శేషపు మహంకాళిరావు, సిఐటియు మండల కార్యదర్శి జక్కుల మహేష్, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు పోతురాజు బాలాజీ, పరసా రాజేష్, అక్బర్ పాల్గొన్నారు. మండలంలోని కోరుకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఎల్ఎ కామినేని శ్రీనివాస్ జాతీయ జెండా ఎగురవేశారు. 1996-97 పాఠశాల బ్యాచ్ ఆర్థిక సాయంతో విద్యార్థులకు సైకిళ్లు అందించారు. మట్టగుంటలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు జెండా ఎగురవేశారు.

వేలేరుపాడు రూరల్ : స్థానిక హైస్కూల్‌లో పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు విద్యా కమిటీ మాజీ ఛైర్మన్ కొల్లూరి సూర్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారులు కొల్లూరు సత్యనారాయణ, గౌరీ శంకర్, మోహన్‌రావు, శ్రీనివాసరావు, భాస్కరరావు నగదు బహుమతులు అందించారు. విద్యా కమిటీ ఛైర్మన్ బేతి శ్రీనివాసరావు చేతులమీదుగా సూర్యనారాయణ కుమారులు అందించారు.

పోలవరం : గూటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూటాల కెనరా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతి తరగతి నుంచి ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.ఐదు వేల చొప్పున మొత్తం రూ.25 వేలు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాజ్యోతి స్కాలర్ షిప్‌ను బ్యాంక్ మేనేజర్ పవన్ అందించారు. గతేడాది ఎక్కువ మార్కులు సంపాదించిన ఆరో తరగతి విద్యార్థిని గూడా ప్రణీత, ఏడో తరగతి విద్యార్థిని మర్రి అంజలి, ఎనిమిదో తరగతి విద్యార్థిని పిల్లి హారిక, తొమ్మిదో తరగతి విద్యార్థిని దాకే సంజన సుశాంతి, పదో తరగతి విద్యార్థిని పొడుము ప్రజ్ఞలు ఈ స్కాలర్ షిప్ పొందారు. అనంతరం బదిలీపై వెళ్తున్న బ్యాంక్ మేనేజర్ పవన్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సత్కరించారు.

ఏలూరు : విద్యార్థులకు బిస్కెట్లు అందిస్తున్న తేజసూరత్

ఏలూరు : లిటిల్ బడ్స్ స్కూలులో...

ఏలూరు : న్యూజనరేషన్ స్కూలులో...


భీమడోలులో...

ఇంటి దస్తావేజు పోయినది

నా తాలూకు అనగా నా తండ్రి గారు అయిన తాడేపల్లి దామోదరరావు గారు ది. 20-06-2024వ తేదీన ఏలూరు R.O లో దస్తావేజు నెం. 5734/2016 గా రిజిష్టరీ చేయించి ఇచ్చిన దస్తావేజును జిరాక్స్ నిమిత్తం ది. 13-8-2024వ తేదీన ఉదయం 10 గంటలకు ఏలూరు కుండి సెంటర్ నందు జిరాక్స్ సెంటర్‌కు వెళ్ళి జిరాక్స్ తీసుకొని ఇంటికి వెళ్ళి చూసుకొనగా బండికి తగిలించిన బ్యాగ్ మార్గ మధ్యలో పడిపోయినది. బ్యాగు పోవుట చూసుకొని అదే మార్గములో జిరాక్స్ సెంటర్ వద్దకు వెళ్ళినాను. ఎంక్వయిరీ చేసినాను. సదరు బ్యాగు దస్తావేజు నెం. 5734/2016 దొరకలేదు. కావున ఎవరికైన దొరికిన ఎడల అప్పగించిన తగిన పారితోషికం ఇవ్వగలవాడను.

తాడేపల్లి లీలాకుమార్
S/o. దామోదర్, 7బి-17-33,
తూర్పు వీధి, రామాలయం వద్ద
ఏలూరు-1, సెల్: 99623 88691